



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 173

పేజీలు : 6 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

సోమవారం 20 నవంబరు 2023


## వైద్యం వ్యాపారం కాదు.. ఒక సేవా కార్యక్రమం



**విజయవాడ,కలంకౌంటర్ :** భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆదివారం విజయవాడలో ఓ ప్రైవేటు ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం వ్యాపారం కాదని, ఒక సేవా కార్యక్రమమని, కానీ నేడు రాజకీయం, విద్య, వైద్య రంగాల్లో సేవా భావం తగ్గిందని, వాటిలో ప్రమాణాలు పెంచే

● **భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజల కోసం అంకిత భావంతో వైద్యులు పని చేయాలని, తద్వారా ప్రజలకు మంచి జరుగుతుందని, వైద్య వృత్తి సామాజిక బాధ్యతతో కూడుకున్నదని అన్నారు. డాక్టర్‌ని దేవుడిగా కొలుస్తారని, వారి మాట వేద వాక్కుగా చూస్తారని, అందువల్ల నిజాయితీగా పని చేసి, రోగి త్వరగా కోలుకుని ఇంటికి పంపేలా చూడాలని వెంకయ్య సూచించారు. రోగులతో ఎంతో సహనంగా, స్నేహ భావంతో వైద్యులు మెలగాలని, వైద్యులు అవసరం లేకున్నా టెస్టులు, స్కానింగ్‌లు రాస్తారనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉందన్నారు. వైద్య సిబ్బంది కూడా ప్రేమగా, మంచిగా మాట్లాడితే రోగులకు సగం జబ్బు తగ్గిపోతుందన్నారు. పాశ్చాత్య ధోరణితో రోగాలు కొని తెచ్చుకుంటున్నామని అన్నారు. ఇంట్లో భోజనం లేదు, నిద్ర లేదు. సెల్ ఫోన్‌ను హెల్ ఫోన్‌గా మార్చారని, అర్ధరాత్రి యువత ఫోన్‌లకు అలవాటు పడ్డారని వెంకయ్య అన్నారు. ప్రతిరోజూ ఉదయం ఆరు గంటలలోపు లేచి వ్యాయామం చేయాలని, ఆధ్యాత్మిక భావనలో కాసేపు ఉండటం నేర్చుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని, మిల్లెట్స్‌ని తినడం అలవాటు చేసుకుంటే మంచి శక్తిని ఇస్తాయన్నారు. చిరు ధాన్యాలతో భోజనం చేయాలని, శారీరక శ్రమ లేకపోతే తప్పకుండా జబ్బులు వస్తాయన్నారు. మన జీవన శైలి మార్చుకుంటే అనారోగ్యం దరి చేరదని, వైద్యులు కూడా నష్టపోకుండా, అదే విధంగా లాభాపేక్ష లేకుండా వైద్య సేవలు అందించాలని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తాం : తెలంగాణ సీఎం కేసీఆర్

● **ఎన్టీఆర్ రూ.2కి కిలో బియ్యం ఇచ్చేదాకా ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి బతుకులే ● ఇందిరమ్మ రాజ్యం తేవాలని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు ● బీఆర్ఎస్ వచ్చాక పాలమూరులో మారిన పరిస్థితుల్ని గమనించాలి ● ప్రజాస్వామ్యంలో గూండాలు, ఫ్యాక్షనిస్టులు, రౌడీలు గెలవకూడదు**



**అలంపూర్,కలంకౌంటర్ :** ప్రజాస్వామ్యంలో ఫ్యాక్షనిస్టులు, గూండాలు గెలవకూడదని భారాస అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. ప్రజల చేతిలో ఉన్న ఏకైక వజ్రాయుధం ఓటు అని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో నిర్వహించిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. “గతంలో పాలమూరు నుంచి అధికంగా వలసలు ఉండేవి. ప్రస్తుతం అక్కడ వచ్చిన పరిస్థితులను ప్రజలు గుర్తించాలి. ఆర్డీఎస్ నుంచి నీళ్లు తరలించుకుని వెళ్తున్నా అప్పుడు ఎవరూ మాట్లాడలేదు. కాంగ్రెస్ నేతలు పదవుల మీద ఆశతో ఏం మాట్లాడలేదు. వాల్మీకి బోయలను బీసీల్లో కలిపింది కాంగ్రెస్ పార్టీయే. మరోసారి భారాస అధికారంలోకి వస్తే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తాం. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ఆ పార్టీ నేతలు అంటున్నారు. అప్పుడు ఆకలి బతుకులు తప్ప ఇంకేం లేవు. కాంగ్రెస్ నేతలు చేసిన అన్యాయాలను సరిదిద్దుకొస్తున్నాం. ఆర్డీఎస్ కాలువల్లో పూడికతీత పనులకు రూ.13కోట్లు మంజూరు చేశాం. పాలమూరులో కరవు రాకుండా చూసే బాధ్యత నాది. కాంగ్రెస్ హయాంలో ఉండే పింఛన్‌ను రూ.2వేలు చేశాం. మ రోసారి అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ.5వేలకు పెంచుతాం. రైతుబంధు వృథా అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారు. 24 గంటల కరెంట్ వృథా.. 3 గంటలు చాలు అని రేవంత్ అంటున్నారు. ప్రజలు విచక్షణతో ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ అన్నారు.

**ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి బతుకులే :** బీఆర్ఎస్ వచ్చాక పాలమూరులో మారిన పరిస్థితుల్ని ప్రజలు గమనించాలని ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అలంపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో గూండాలు, ఫ్యాక్షనిస్టులు, రౌడీలు గెలవకూడదన్నారు. ప్రజల చేతిలో ఉన్న ఏకైక ఆయుధం ఓటు అన్నారు. ఇదివరకు పాలమూరు నుంచి అధికంగా వలసలు ఉండేవని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఆర్డీఎస్ నుంచి నీళ్లు తరలించుకుపోతున్నా అప్పుడు ఎవరూ మాట్లాడేవారు కాదన్నారు. పదవుల మీద ఆశతో కాంగ్రెస్ నాయకులు అప్పుడు మాట్లాడలేదన్నారు. వాల్మీకి బోయలను బీసీలలో కలిపింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే వారిని ఎస్టీ జాబితాలో కలుపుతామన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించి మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తేవాలని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని, కానీ ఇందిరమ్మ రాజ్యమంటే ఆకలి బతుకులే అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మనం చూడలేదా? అన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ పార్టీ... రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చేదాక ఆకలి బతుకులే కదా? ఇందిరమ్మ రాజ్యమంతా ఆకలి బతుకులే అన్నారు. అంతకుముందు పేదల బాధలను పట్టించుకున్నది లేదన్నారు. పేదల కడుపును నింపాలని, రైతులకు పొలాలకు నీరివ్వాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి రాలేదన్నారు. తెలంగాణను నాశనం చేశారన్నారు. అలంపూర్ నుంచి పార్టీ అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే కరవు అనేది అలంపూర్ రాకుండా చూసే బాధ్యత తనదే అన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులను కాంగ్రెస్ పెండింగులో పెట్టిందన్నారు.

## రికార్డు స్థాయిలో ఎన్టీఆర్ స్మారక నాణెం అమ్మకాలు

**విజయవాడ, కలంకౌంటర్ :** భారతదేశంలో ప్రముఖుల పేరిట స్మారక నాణేలు విడుదల చేయడం 1964 నుంచి కొనసాగుతోంది. అయితే, ఇప్పటివరకు అనేక మంది మహనీయుల ముఖచిత్రాలతో స్మారక నాణేలు విడుదల చేసినా, వాటిన్నింటిని మించి ఎన్టీఆర్ స్మారక నాణెం అమ్మకాల పరంగా రికార్డు సృష్టించింది. ఆగస్టు 28న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎన్టీఆర్ స్మారక నాణేన్ని విడుదల చేశారు. అప్పటినుంచి ఈ నాణేన్ని హైదరాబాద్ లోని మింట్ కాంపౌండ్ లో ముద్రిస్తున్నారు. ఇప్పటివరకు 25 వేల ఎన్టీఆర్ స్మారక నాణేలు అమ్ముడయ్యాయి. భారత్ లో ఇంతవరకు ఇదే రికార్డు అని హైదరాబాద్ మింట్ సీజీఎం వీఎన్ఆర్ నాయుడు తెలిపారు. గతంలో ఈ రికార్డు 12 వేల అమ్మకాలు కాగా... ఇప్పుడు అంతకు రెండింతల అమ్మకాలతో ఎన్టీఆర్ స్మారక నాణేలు రికార్డు నెలకొల్పాయని వివరించారు. ఇవాళ హైదరాబాదులో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ మింట్ అధికారులు కూడా హాజరై రికార్డు వివరాలు తెలిపారు.

## కలంకౌంటర్ ఈ -పేపర్ పరిశీలిస్తున్న ఎం ఎల్ ఏ ఉదయభాను





**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** కలం కౌంటర్ ఈ – పేపర్ ఆసక్తిగా పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానముల పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ మీడియా రంగంలో మార్పులకు అనుగుణంగా కలం కౌంటర్ దినపత్రిక యాజమాన్యం ముందుకు వెళ్తున్న తీరు అభినందనీయం అన్నారు. ఈ – పేపర్ వేలాది మంది పాఠకులకు ఒక్క క్లిక్ తో చూసే అవకాశం కలిగిందన్నారు. పత్రిక అధినేత రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. చిత్రంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఐటి వింగ్ చైర్మన్ చక్కా సూర్య ప్రకాష్ గుప్తా(నాని)






# అనారోగ్య బాధితునికి శ్యామ్ కిషోర్ ఆర్థిక సాయం



**మోపిదేవి,కలంకౌంటర్ :** శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం అందించారు. మోపి దేవి మండల పరిధిలోని నాగాయతిప్ప గ్రామ పంచాయతీలో గల పోచిగాని లంక కు చెందిన రేపల్లె వెంకట పున్నయ్య కు శ్యామ్ కిషోర్ ఆదివారం రూ. 7 వేల రూపాయల నగదును అందజేశారు. వెంకట పున్నయ్యకు నెల రోజుల క్రితం పక్షవాతం రావడంతో తీవ్ర అనారోగ్యానికి గురై మంచంలో నుంచి లేవలేని పరిస్థితులలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న శ్యామ్ కిషోర్ తన వంతు సాయాన్ని అందించారు. రంగస్థలం కళాకారులు పుప్పాల వీరాంజనేయులు ఈ సందర్భంగా శ్యామ్ కిషోర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గరికిపాటి వీరాంజనేయులు, గరికిపాటి నాగబాబు, పుప్పాల రాఘవయ్య, రేపల్లె కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మోపిదేవి గుడికి పోటెత్తిన భక్తజనం..





**మోపిదేవి,కలంకౌంటర్ :** కార్తీక మాసం ఆదివారం కావడంతో మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ ప్రదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మోపిదేవి ప్రధాన సెంటర్ భక్తుల తో కిటకిటలాడింది. ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడింది. మధ్యాహ్నం రెండు గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగుతూనే ఉంది. భక్తులు స్వామివారి నాగ పుట్ట లో పాలు పోసి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు ఏర్పాట్లు చేశారు.

# స్వామివారికి కిలో వెండి వితరణ



**మోపిదేవి,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి విజయవాడ పడమట వాస్తవ్యులు కేశనం జగదీశ్వరరావు శ్రీ స్వామివారికి భక్తితో బూందీ రూపం లో ఉన్న వెండి ఒక కేజీ ( విలువ సుమారుగా 76,000/- రూపాయలు ) ఆలయ సూపర్డెంట్ బొప్పాన సత్యనారాయణ కు అందజేసారు. దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

# రాష్ట్రంలో గుంతల రోడ్లు, ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నాయి - ఇంటూరి







**కందుకూరు,కలంకౌంటర్ :** గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమకుమారి. కందుకూరు నియోజకవర్గంలోని కందుకూరు దివివారిపాలెం రోడ్డు లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం, జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గుంతల రోడ్లు, ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నాయి. దెబ్బతిన్న రోడ్లకు కనీసం మరమ్మత్తులు చేయించే దిక్కులేదు. జగన్మోహన్ రెడ్డి చేతగాని పరిపాలనకు ఇంకెంత మంది ప్రాణాలు పోగొట్టుకోవాలి అని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. కందుకూరు నుంచి దివివారిపాలెం, చుట్టుగుంట, ఉలవపాడు, విప్పగుంట వెళ్లే రోడ్లు, వలేటివారిపాలెం నుంచి లింగసముద్రం, చీమలపెంట, పరకొండపాడు.. ఇంకా అనేక రోడ్లు బాగా దెబ్బతిన్నాయని ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, అల్లం వెంకటేశ్వర్లు, వడ్డెళ్ళ రవిచంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, షేక్ మున్నా, కొచ్చర్ల శ్రీనివాసులు, బుస్సారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణహితంగా అచ్యుతాపురం సెజ్




**అమరావతి,కలంకౌంటర్ :** ఫార్మా, రసాయనాలు తదితర రెడ్ కేటగిరీ యూనిట్లకు ప్రధాన ఆకర్షణగా ఉన్న అచ్యుతాపురం సెజ్‌ను మరింత పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తున్నది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం వద్ద 5,595.47 ఎకరాల్లో విస్తరించిన ఉన్న ఏపీ సెజ్‌లో ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫార్మా, రసాయన యూనిట్లు ఏర్పాటు కావడమే కాకుండా మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తుండడంతో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రసాయన వ్యర్థాలను శుద్ధి చేసే మౌలికవసతులను భారీస్థాయిలో కల్పించాలని నిర్ణయించింది. ఇందుకోసం సుమారు రూ.540 కోట్లతో డిజైన్ బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ విధానంలో (డీబీఎఫ్‌వోటీ) కామన్ ఇఫ్లుయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌తో (సీఈటీపీ) పాటు వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలను ఏపీఐఐసీ అభివృద్ధి చేస్తున్నది. ప్రస్తుతం అచ్యుతాపురం వద్ద 825కేఎల్‌డీ సామర్థ్యంతో సీఈటీపీని ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ ఉన్న పరిశ్రమలకు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు. ఇందుకోసం కొత్తగా 5 ఎంఎల్‌డీ సీఈటీపీని ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుతం ఉన్న 850 కేఎల్‌డీని 2000 కేఎల్‌డీ సామర్థ్యానికి చేరేలా ఆధునికీకరించాలని నిర్ణయించారు.

**న్యాయపరిశీలన కోసం జ్యుడీషియల్ ప్రివ్యూకు :** సీఈటీపీ ద్వారా శుద్ధి చేసిన నీటిలో కనీసం 50 శాతం పరిశ్రమలు తిరిగి కొనుగోలు చేసి వినియోగించుకోవాలని కంపెనీలను కోరుతున్నది. దీంతోపాటు 10 ఎంఎల్‌డీ కెపాసిటీతో నీటి శుద్ధి యూనిట్‌ను, ఘన వ్యర్థాలను నిర్వహించే యాజమాన్య వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. డీబీఎఫ్‌వోటీ విధానంలో రూ.540 కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఈ యూనిట్‌ను 33 ఏళ్లపాటు లీజు విధానంలో నిర్వహించడానికి ప్రవేటు సంస్థకు పారదర్శక విధానంలో అప్పగించాలని ఏపీఐఐసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ బిడ్లను న్యాయపరిశీలన కోసం జ్యుడీషియల్ ప్రివ్యూకు ఏపీఐఐసీ పంపించింది. అచ్యుతాపురం సెజ్‌తో పాటు రాష్ట్రంలోని మరో నాలుగు పారిశ్రామిక పార్కులు విశాఖ, విజయవాడ, గుంటూరు ఆటోనగర్‌లు, ఒంగోలు గ్రోత్ సెంటర్లలో మౌలిక వసతుల అభివృద్ధికి ఏపీఐఐసీ ప్రాధాన్యత ఇస్తున్నది. విశాఖ%--%చెన్నై పారిశ్రామిక కారిడార్ ఆధునికీకరణలో భాగంగా రెండో దశ పనుల కింద ఏపీసెజ్‌లో పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను ఏపీఐఐసీ చేపట్టింది.

# కుల భేదాలు లేని హిందూ సమాజం నిర్మాణం కావాలి:- ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామి





**కర్లపాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** సమరసత సేవా ఫౌండేషన్ హిందూ సమ్మేళనాల లో భాగంగా కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రాంగణంలో నిర్వహించారు ఈ సమ్మేళనం లో శ్రీ గిరి విద్యాపీఠం తెనాలి పీఠాధిపతులు శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి బాల స్వామి వారు మాట్లాడుతూ సృష్టి ప్రారంభం నుంచి సనాతన ధర్మం వర్ధిల్లిందని అలాంటి సనాతన ధర్మాన్ని మనందరం ఆచరిస్తూ ఆచరింపజేస్తూ రక్షించాల్సిన అవసరం మనందరి పైన ఉందని అన్నారు పరమాత్ముని దృష్టిలో అందరూ సమానమని ఆ పరమాత్ముని చేరటానికి ముక్తిని పొందటానికి భగవన్నామమే శరణ్యమని అందరూ భగవంతుని శరణాగతి పొందాలని హిందూ ధర్మం లోని సంస్కృతి సాంప్రదాయాలను మన భావితరాలలో నిలబడాలంటే మన పిల్లలకు మన సంస్కృతి యొక్క గొప్పతనాన్ని తెలియచెప్పి ఆచరించేటట్లు చేయాలన్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు భజన సంకీర్తనలు హిందూ సమ్మేళన సభ జరిగాయి కర్లపాలెం ప్రధాన వీధులలో ఘనంగా శోభాయాత్ర జరిగింది హిందూ సమ్మేళనాలకు భజనసంఘాలు, పారాయణ సంఘాలు గుడి కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ వేముల సుబ్బారావు జిల్లా సహా కన్వీనర్ బండారు జ్వాల నరసింహం, రాయపూడి అంకమ్మ చౌదరి చల్లా సత్యనారాయణ ,జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి, పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వ రరావు నందిపాటి శివనాగమల్లేశ్వరరావు ఉప్పే నరసింహారావు ,పానుగంటి సురేష్ బాబు , ఆరే వెంకటేశ్వర్లు జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు ధర్మ ప్రచారక్ అక్కల సుబ్బారెడ్డి గ్రామ కమిటీ సభ్యులు భజన భక్త బృందాల వారు తదితరులు పాల్గొన్నారు ..

# 26న పవన్ కల్యాణ్ కూకట్ పల్లిలో ప్రచారం చేస్తారు: నాదెండ్ల మనోహర్

- అమిత్ షాతో కలిసి ప్రచారంలో పాల్గొంటారని వెల్లడి
- ఉమ్మడి రాష్ట్రంలో అందరి కృషితోనే హైదరాబాద్ మహానగరంగా మారిందన్న నాదెండ్ల
- కూకట్‌పల్లిలో గెలిచి రెండు తెలుగు రాష్ట్రాలకు ఓ సందేశమిద్దామని పిలుపు



**విజయవాడ, కలంకౌంటర్ :** జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఈ నెల 26న కూకట్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శనివారం కూకట్‌పల్లిలో జనసేన ఐటీ మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 26న పవన్ కూకట్‌పల్లిలో ప్రచారం చేస్తారని, ఆ తర్వాత బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి సీట్ల కోసం అడిగామని, కానీ అనుకోని కారణాల వల్ల శేరిలింగంపల్లి వదులుకో వాల్సి వచ్చిందన్నారు. అందరూ కృషి చేస్తేనే హైదరాబాద్ నగరంగా... మహానగరంగా మారిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధికి అందరం తోడ్పడ్డామన్నారు. ఏపీ నుంచి వచ్చిన ఎంతోమంది ఇక్కడికి వచ్చి పనిచేసి.. సంపాదించుకున్నది.. ఇక్కడే పెట్టుబడులు పెట్టి అభివృద్ధిలో పాలు పంచుకున్నారన్నారు. టీడీపీ, వైసీపీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోటీ నుంచి విరమించుకున్నాయని, ఇక్కడి వారి తరపున నిలబడేందుకు జనసేన ఇక్కడ పోటీ చేస్తుందన్నారు. కూకట్‌పల్లిలో గెలిచి రెండు తెలుగు రాష్ట్రాలకు ఓ సందేశం ఇద్దామన్నారు. వర్తమాన రాజకీయాల్లో పవన్ కల్యాణ్ వంటి నాయకుడు లేడన్నారు. రాష్ట్ర, దేశ అభివృద్ధి కోసం బీజేపీతో కలిసి పని చేయాలని నిర్ణయించామన్నారు.

# యాదాద్రి కంటే గొప్పగా భద్రాద్రిని అభివృద్ధి చేస్తాం : కేటీఆర్



**ఇల్లెందు,కలంకౌంటర్ :** చిన్న చిన్న అసంతృప్తులను పక్కనపెట్టి భారాస అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం, ఇల్లెందులో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో 11 సార్లు గెలిచిన కాంగ్రెస్ 24 గంటల కరెంట్ ఇచ్చిందా? అని ప్రశ్నించారు. భారాస అధికారంలోకి వచ్చిన తొలి విడతలోనే 24 గంటల విద్యుత్ ఇచ్చామన్నారు. తెలంగాణలో మరోసారి రాబోయేది భారాస ప్రభుత్వమేనని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచలం వచ్చినప్పుడు రాముడి పాదాలకు నమస్కరించాలనుకున్నానని, అయితే అధికారుల విజ్ఞప్తి మేరకు వెళ్లలేదని చెప్పారు. తొందర్లోనే మళ్లీ వచ్చి రామయ్య దర్శనం చేసుకుంటానని అన్నారు. కారణాలు ఏమైనప్పటికీ భద్రాచలంలో ప్రజలు మాకు అవకాశం ఇవ్వలేదు. కానీ, ఈసారి మాత్రం కచ్చితంగా గులాబీ వనంలోకి భద్రాచలం చేరాలి. కారు గుర్తు అభ్యర్థి గెలవాలి. గత రెండు పర్యాయాలు భారాస ఎమ్మెల్యే అభ్యర్థి గెలవలేదు. దానివల్ల కొంత గ్యాప్ వచ్చింది, ఈసారి పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావును గెలిపించండి, వరదల ముంపు నుంచి శాశ్వత పరిష్కారం చూపిస్తాం. యాదాద్రి కంటే గొప్పగా భద్రాచలం రామాలయాన్ని అభివృద్ధి చేస్తాం. ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కాంగ్రెస్ అడుగుతోంది. ఇప్పటివరకు 11 ఛాన్స్‌లు ఇచ్చారు. కొంతమంది డబ్బు సంచులతో వస్తున్నారు. అలాంటి వాళ్ల మాటలు నమ్మొద్దని కేటీఆర్ కోరారు.

# చింత చెట్టు కు వెలసిన వినాయకుడు





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు కనిగిరి రోడ్డు నందు ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం ఎదుట ఉన్న చింత చెట్టులో స్వయంభు వినాయకుడు వెలిశారు. ఇది గమనించిన ఓ భక్తుడు ఆలూరి వెంకట శరత్ వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇది తెలుసుకున్న భక్తులు స్వయంభుగా వెలిసిన వినాయకుని దర్శించుకున్నారు.

# గుంతలు రహదారి వద్ద కార్యక్రమంలో నాయకులు

- ప్రయాణం చేయాలంటే నరకయాతన..
- తీరని వాహన చోదకుల వ్యతలు..
- రహదారంటే అంటేనే రక్తశిక్తం అవుతున్న వైనం..
- జగన్ వద్దు బాబోయ్.. తెలుగుదేశం & జనసేన ప్రభుత్వం కావాలంటున్న ప్రజలు



**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** తెలుగుదేశం , జనసేన పార్టీల హై కమాండ్ ఇచ్చిన పిలుపు మేరకు గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది కార్యక్రమాన్ని పిట్టలవానిపాలెం మండలం, చందోలు గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నూరు నుండి చందోలు వచ్చే రహదారిలో టిడిపి,జనసేన పార్టీ నాయకులు ఉమ్మడిగా నిరసన తెలియజేశారు.రహదారుల దుస్థితి పై బాపట్ల నియోజకవర్గ టీడీపీ బాధ్యులు వేగేసిన నరేంద్ర వర్మ మాట్లాడుతూ చందోలు నుండి పొన్నూరు వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో పాటు ప్రమాదాలు జరిగి అనేక మంది మృతి చెందిన సంఘటనలు కోకొల్లలు గా ఉన్నాయి అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో రోడ్ల వ్యవస్థ అడుగుకోగుంత, గజానికో గొయ్యి లాగా ఉందన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం మరచి దోచుకోవడం,దాచుకోవటం మొదలుపెట్టారన్నారు.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క రోడ్డు కూడా వేయలేదు అన్నారు.మె-న్న వైసీపీ సామాజిక బస్సు యాత్ర సంగుపాలెం కోడూరు నుండి చందోలు మీదుగా జరిగినప్పుడు ఆ బస్సులోని వైసిపి నాయకులు రోడ్డు మేము బాగు చేస్తాము, మరమ్మత్తులు చేయిస్తామని కనీసం చెప్పకపోవడం ఎంతో విచారకరం అన్నారు.రాబోయే రోజుల్లో టిడిపి జనసేన పార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో కచ్చితంగా ఈ రహదారులన్నీ బాగు చేయిస్తామని హామీ ఇచ్చారు.జనసేన పార్టీ కోఆర్డినేటర్ లిలనామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఏ ఆడబిడ్డ, ఏ తల్లి సుఖంగా జీవించలేకపోతున్నారు అన్నారు. ఇంటి బయటకు వెళ్లిన కుటుంబ సభ్యులు మళ్లీ తిరిగి ఇంటికి క్షేమంగా వస్తారో లేదో తెలియని దుస్థితి నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్లో ఏ రోడ్ ఎక్కిన గుంతలు, గోతులు పడి మరీ అధ్వానంగా తయారైంది అని అన్నారు.వర్షాలు పడితే ఏది చెరువు , ఏది రోడ్డు అనేది తెలియని పరిస్థితి ఉందన్నారు.ఒక ఆటో సోదరుడు తెల్లారి లేస్తే ఆటో నడిపితేనే గాని తన జీవనం గడవదు.అలాంటి ఆటో నడిపే సోదరుడు ఈ గుంతల్లో ఆటోలు నడిపి, తన వెన్ను విరుచుకుంటున్నాడు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఇదే గుంతల్లో నడిపి నడిపి తన ఆరోగ్యంతో పాటు ఆటో కూడా షెడ్డు కు వెళ్తుంది అని అన్నారు. ఆటోలు నడిపితే వచ్చే అర, కోర సొమ్ము ఈ రోడ్ల దుస్థితి వల్ల ఆటోల మరమ్మతుకే సరిపోతుంది అన్నారు.. ఈ సమస్య ఒక ఆటో వ్యక్తిదే కాదు ఒక లారీ సోదరుడు, ఒక జోమాటో సోదరుడు, ఒక సామాన్య ఉద్యోగి. ఇలా రోడ్డెక్కి ప్రతి ఒక్కరిది ఇదే బాధ అన్నారు. ఒక దేశం ,ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ అనేది చాలా ముఖ్యం. అందులో రోడ్, ట్రాన్స్పోర్టేషన్ అనేది మరీ ముఖ్యం అన్నారు.. ఇలాంటి రోడ్డు ట్రాన్స్పోర్టేషన్ పెరగడం వల్ల రాష్ట్ర ఖజానాకు ఆదాయం కూడా పెరుగుతుంది అన్నారు. కాబట్టి ఈ వైఎస్ఆర్సిపి కి ఇంకా మిగిలింది కొద్దిరోజులే అని గుర్తు చేస్తూ, రాబోయేది మా ప్రభుత్వం, మన తెలుగుదేశం మరియు జనసేన సంకీర్ణ ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమం లో జన సైనికులు దాదా, కలాం, అన్సారి, మలిశెట్టి గోపి, మెండు కిషోర్, అద్దంకి చందు, శ్రీకృష్ణ,లాయర్ విజయ మాధురి, సుజిత్, ఆంజనేటష, సురేంద్ర, సాయి, మహేష్, గోగన ఆదిశేషు,ఇమ్మడిశెట్టి మురళి కృష్ణ,సుధాకర్, మడసాని బాలాజీ, షరాబంధి, కోనపరెడ్డి శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ,ఏపూరి,భూపతి రావు,గొలపల శ్రీనివాసరావు,ముక్కామల సాంబశివరావు,కనమూరి సాంబమూర్తి రాజు, వెంకటపతి రాజు,సౌపాటి గ్లోరి,నిజాం, మీరా నరసరాజు ,సోహెల్, ఆరిఫ్, జానీ, ఇనయ్ తుల్లా, ఖాజా, చాన్ జానీ,వెంకటరామయ్య, మురళి, ప్రసాద్, హయ్యద్, వెంకట్రావు, రమేష్, సాగర్, శ్రీనివాసరాజు, డేవిడ్, రమేష్, రామకృష్ణారాజు, శివారెడ్డి ,నాని, చక్రధర్ రెడ్డి,పెట్రిక్, సోహెల్,రాజేష్,రృత్విక్ వర్మ, శ్రీనివాసరాజు,నాగరాజు, విష్ణు,పీటర్,నక్కల వెంకటస్వామి,బోయిన వెంకటస్వామి, మంతెన వెంకటరామరాజు, బుద్ధకూరి విజయ, మంతెన సత్యం రాజు, దేవరంపాటి రాజా, కాగిత రమేష్, జోగి రమేష్, నక్కల అయ్యప్ప, రఫీ, జానీ భాష, అజీమ్ బాబు, కరీముల్లా, ఇనగంటి గాంధీర హనుమాన్ జి ,చింతమనేని శ్రీనివాసరావు, బొద్దు యెహోషువ, ఆచంట ప్రమోద్,జీవన్, సురగాని శేఖర్, కొల్లూరు వెంకట్రావు, పరిశా రమేష్ గౌడ్,ధార అశోక్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,జన సైనికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తీరప్రాంత గ్రామాల పరిరక్షణ ఏదీ?!

● మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్




**విజయవాడ,కలంకౌంటర్ :** జగన్మోహన రెడ్డి ప్రభుత్వం తీరప్రాంత గ్రామాల పరిరక్షణను గాలికొదిలేసిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. 47 సంవత్సరాల క్రితం 1977 నవంబర్ 19 న సంబంధించిన ఉప్పెన తుఫాను ప్రపంచంలో ఘోర ప్రళయంగా గుర్తించబడిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జాతీయ అంతర్జాతీయ సేవా సంస్థలు, దయామయులైన దాతలు అందించిన సహకారంతో మరుభూమిగా మారిన దివిసీమ అచిరకాలంలోనే దివ్యసీమగా మారిందని బుద్ధప్రసాద్ అన్నారు. ఆనాడు తుఫానుల నుండి రక్షణ కొరకు నిర్మించిన షెల్టర్లు శిథిలావస్థకు చేరితే ప్రస్తుత ప్రభుత్వం వీటిని కూలగొట్టింది తప్ప, కొత్త షెల్టర్ల నిర్మాణం గురించి ఆలోచించలేదని బుద్ధప్రసాద్ అన్నారు. దివిసీమ రక్షణకు నిర్మించిన సముద్ర కట్టను తాను మంత్రిగా ఉన్నపుడు పునఃనిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. దశాబ్దం క్రితం నిర్మించిన సముద్రకట్ట శిథిలావస్థకు చేరితే ప్రభుత్వం పట్టించుకున్న పరిస్థితి లేదని అన్నారు. ఏదైనా విపత్తు సంభవిస్తే తీరప్రాంత గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులలో సముద్ర మట్టాలు పెరుగుతున్నాయని, 2050 నాటికి భారత దేశంలో 1500 స్క్వేర్ మీటర్ల భూమి కోతకు గురవుతోందని, భారత ప్రభుత్వ నివేదికలు చెపుతున్నాయి. దివి, బందరు, రేపల్లె ప్రాంతాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఉంటుందని అమెరికా శాస్త్రజ్ఞులు సమర్పించిన నివేదికలు చెప్పాయని బుద్ధప్రసాద్ అన్నారు. ఇప్పటికే సముద్ర మట్టాలు పెరగడం వలన సముద్ర జలాలు చొచ్చుకు వచ్చి నాగాయలంక, కోడూరు మండలాలలో దాదాపు 4-5 వేల ఎకరాలు పంట వేసుకోని పరిస్థితి ఉంటే దానిపై పరిశీలన చేసిన పరిస్థితులు నివారణ చర్యల గురించి ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం విచారకరమని బుద్ధప్రసాద్ అన్నారు. తుఫానులు వచ్చినప్పుడు బాధితులు సురక్ష ప్రాంతాలకు రావాలంటే రహదారులు సక్రమంగా ఉండాలి. అవనిగడ్డ - కోడూరు, వక్కపట్లవారిపాలెం - కోడూరు, కోడూరు - రామకృష్ణాపురం - బసవవానిపాలెం - ఊటగుండం, విశ్వనాథపల్లి కొత్తపాలెం - వేణుగోపాలపురం, నాగాయలంక - గుల్లలమోద - సోర్లగొంది, అవనిగడ్డ - పెద గుడిమోటు రహదారులు అధ్వాన్న స్థితిలో ఉండి ప్రయాణాలు నరకప్రాయంగా తయారయ్యాయని మండలి పేర్కొన్నారు. రుతుపవనాలు ప్రారంభానికి ముందు మురుగుకాలువల మరమ్మత్తులు జరపాలని, సైక్లోన్ కమిటీ కమిటీ సూచనలు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కొద్దిపాటి వర్షాలకే పొలాలు ముంపుకు గురవుతున్నాయని బుద్ధప్రసాద్ అన్నారు. సి.ఆర్.జెడ్, వోల్టా నిబంధనలను అతిక్రమించి అడ్డగోలుగా మట్టి, ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోగా అక్రమార్కులకు అండగా నిలిచింది. పర్యావరణ, జీవావరణాలకు తీవ్రంగా నష్టం కలిగిస్తుంటే అధికారులు అరికట్టే ప్రయత్నాలు చేయకుండా తీర ప్రాంతాలకు తీరని నష్టం కలిగించారని, తత్ఫలితంగా మంచినీరు లభించే ప్రాంతాలు కూడా ఉప్పు నీటి ప్రాంతంగా మారిపోయిన పరిస్థితి వచ్చిందని బుద్ధప్రసాద్ అన్నారు. పెద్దఎత్తున ఇసుక, మట్టి రవాణా తో రహదారులు దెబ్బతిన్న పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. తీరప్రాంత గ్రామాల రహదారులు, సైక్లోన్ షెల్టర్లు, సముద్ర కట్ట, యేటి కట్టల పునర్నిర్మాణం వెంటనే చేపట్టి, ప్రభుత్వం తీరప్రాంత గ్రామాల పరిరక్షణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని బుద్ధప్రసాద్ కోరారు.

## మనిషి అభ్యున్నతికి తోడ్పడేది చదువే...

● అందుకు సాయపడడం వరమే... ● ప్రముఖ న్యాయవాది లంకి శెట్టి బాలాజీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మనిషి అభ్యున్నతికి తోడ్పడేది చదువేనని అందుకు సాయపడడం వరమేనని ప్రముఖ న్యాయవాది ,సంఘ సేవకులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. రిటైర్డ్ అడిషనల్ సూపరిెంటెంట్ ఆఫ్ పోలీస్ సాయన సుశీలరావు తన తల్లిదండ్రులు సాయన వీరభద్రయ్య -వీర రాఘవమ్మ పేరు మీద ఏర్పాటు చేసిన సేవా సమితి ద్వారా ఆదివారం ఇరువురు పేద విద్యార్థులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు .స్థానిక జగన్నాధపురం లోని న్యాయవాది లంకి శెట్టి బాలాజీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి సాయన చరణ్ సూర్య,మచిలీపట్నం నిజాంపేటకు చెందిన ఇంటర్ విద్యార్థి కొట్టే రేవంత్ లకు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ గత కొన్నేళ్లు గా పేద విద్యార్థులకు చదువు నిమిత్తం క్రమం తప్పకుండా నెల నెలా ఆర్థిక సహాయం అందజేస్తున్న సాయన సుశీలరావు సేవలు చిరస్మరణీయమన్నారు. పోలీస్ శాఖలో అదనపు జిల్లా ఎస్పీగా పని చేసి పదవి విరమణ చేసిన సుశీలరావు చదువుకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారన్నారు .పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువుకు దూరం కాకూడదని అలాంటి విద్యార్థులను గుర్తించి ప్రోత్సహిస్తున్న సుశీల రావు గారికి సమాజం రుణపడి ఉంటుందన్నారు .సాయన సుశీలరావు మాట్లాడుతూ చదువు పట్ల ఎంతో మక్కువ ఉన్న తన తండ్రి ఆశయ సాధన కోసం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు.అందుకోసం తన తల్లిదండ్రుల పేరు మీద సేవా సమితి ఏర్పాటు చేసి తనతో పాటు తన కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో పేద విద్యార్థులకు తోడ్పాటు అందించే కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు .దానిలో భాగంగానే అమెరికాలో ఉంటున్న తన కుమార్తె సాయన సంధ్య ,సోదరి ధారా శ్యామలాదేవి తమ వంతుగా అందించిన పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఈరోజు పేద విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి. ఫణి కుమార్ ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన సేవలు అందించడమే శ్రీ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ లక్ష్యం

● కనమర్లపూడి హరిప్రసాదరావు.



**కందుకూరు,కలంకౌంటర్ :** తిరువన్నామలై,అరుణాచలం వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించడమే శ్రీ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని ట్రస్టు ప్రధాన కార్యదర్శి కనమర్లపూడి హరిప్రసాద్ రావు అన్నారు. ఆదివారం అరుణాచలంలో ట్రస్టు సొంత నూతన భవన భూమి పూజ కార్యక్రమం జరిగిందని హరి ప్రసాదరావు తెలిపారు. గౌరవ అధ్యక్షులు కొత్తమాసు రత్నాకర్ రావు, వ్యవస్థాపక అధ్యక్షులు కోట్ల సోమేశ్వరరావు,కోశాధికారి చింతా శ్రీనివాసరావు, ట్రస్టు కార్యవర్గ సభ్యుల సహాయ సహకారంతో శ్రీ వాసవి శివగంగా నిత్యాన్నదాన ట్రస్ట్ ద్వారా అరుణాచలం, వారణాసి, తిరుపతిలలో భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. అందరి సహాయ సహకారంతో భక్తులకు మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవకి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోతుల సునీతకు, తిరుచి ఏ ఎస్ పి మురుగన్ దంపతులకు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆడవాళ్ల మీద పడి ఏడుస్తావ్ ఏంటి సాయిరెడ్డి?: అయ్యన్నపాత్రుడు



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇటీవల ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరిని టార్గెట్ చేస్తూ వరుసగా ట్వీట్లు చేస్తుండడం తెలిసిందే. ఆ ట్వీట్లలో చంద్రబాబు కుటుంబ సభ్యులను కూడా విజయసాయి ప్రస్తావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, విజయసాయి రెడ్డిపై టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. "ఉదయం లేస్తే ఇంట్లో ఆడవాళ్ళపై పడి ఏడుస్తావ్ ఏంటి సాయిరెడ్డీ? భువనేశ్వరి గారు, పురందేశ్వరి గారి గురించి ఏడవడం మానేయ్! నీకు ధైర్యం ఉంటే విజయలక్ష్మి, షర్మిల ఎక్కడ? బాబాయ్ వివేకా ఎక్కడ అని జగన్ ని అడుగు కసాయి రెడ్డీ!" అంటూ అయ్యన్నపాత్రుడుసవాల్ విసిరారు.

## పార్టీలో లోకేశ్, భువనేశ్వరి అందరూ ఏమయ్యారు?: విజయసాయిరెడ్డి



**విజయవాడ,కలంకౌంటర్ :** వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సోషల్ మీడియాలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు అనారోగ్యం, బెయిల్ షరతులు సరే. పార్టీలో లోకేశ్, భువనేశ్వరి గారు అందరూ ఏమయ్యారు? అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇక టీడీపీ పనైపోయిందని నిర్ధారణకు వచ్చారా? తెలంగాణ తరహాలోనే ఆంధ్రాలో కూడా టీడీపీ జెండా పీకేశారా? లేక, టీడీపీ భారమంతా పురందేశ్వరిపైనే పెట్టారా? అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. ఆమె సొంత పార్టీ బీజేపీని ముంచడంలో దిట్ట కావొచ్చేమో కానీ, బావ గారి పార్టీ టీడీపీని బతికించడంలో దిట్ట కాదు సుమా! అంటూ విజయసాయి ట్వీట్ చేశారు.

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ను ఆశ్రయించిన బాలిక తల్లి




**కందుకూరు, కలంకౌంటర్ :** అభ్యుదయ పాఠశాలలో ఉపాధ్యాయురాలు బాలికను దండించిన విషయంపై బాలిక తల్లి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ను ఆశ్రయించింది. సమస్యను తెలుసుకున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ పద్మావతి గారు స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వారి సూచన మేరకు బాలిక తల్లి సదరు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగింది.

## బాపట్ల లో బి ఫారం ఇచ్చాకే...

● అధికార,ప్రతి పక్ష పార్టీల్లో అయోమయం

**పిట్టలవాని పాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** బాపట్ల రాజకీయం ఎప్పుడు ఎలా మారుతుందో తెలియని పరిస్థితి.. మొన్న అధికార పార్టీ కి కోనా నే..అంటూ కోనా రఘుపతి ని గెలిపించాలి అంటూ విజయ సాయి రెడ్డి బాహాటంగా తెలిపారు. కానీ ఈ సందర్భాన్ని మాత్రం అందరూ జీర్ణించుకోలేక అసలు నిజం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. చివరకు మాత్రం బి ఫారం లో ఎవరి పేరు ఉంటే అతనే అభ్యర్థి అనే స్థాయికి ప్రజలు వొచ్చారు. దీనికి ప్రధాన కారణం గతంలో2019 ఎన్నికల్లో పొన్నూరు అభ్యర్థి రావి వెంకట రమణ అని సాక్షాత్తు ఇప్పటి ముఖ్యమంత్రి అప్పుడు ప్రకటించాడు. కానీ చివరకు విజేత ఎవ్వరికీ తెలియని కిలారి అయ్యారు. ఎప్పుడొచ్చామో కాదు బులెట్ దిగిందా లేదా... అనే విధంగా రాజకీయాలు సాగాయి. అదే తరహా లో ఇప్పుడు అధికార పార్టీ టికెట్ పై సందిగ్గం నెలకొంది. కోనా ను గెలిపించండని ప్రకటించినా ప్రజల్లో నమ్మకం కలగట్లేదు. బాపట్ల లో కూడా పొన్నూరు లో జరిగిందే జరుగుతుందనేది బాపట్ల ప్రజల వాదన. దీనికి ప్రధాన కారణంఒక సామాజిక వర్గాన్ని భూ స్థాపితం చేస్తున్నారు, ద్వితీయ శ్రేణి నాయకులకు ప్రాధాన్యం లేకుండా చేశారు అనే అంశాలు ఇప్పటి అధినాయకుని పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దూరం అయిన వారు ఆయనకు దగ్గర కావాలంటే ఇప్పుడు అది కల గానే మిగిలే పరిస్థితి ఉంది.ఇక ప్రతిపక్ష పార్టీ విషయానికి వస్తే రాజు అద్భుతం మహాద్భుతం గా పలకరింపులు,పులకరింపులు ఉంటాయి. కానీ పార్ట్ నాయకుల్లో సమన్వయం మాత్రం పాతాళం లో ఉంది. పైకి మాత్రం బ్రహ్మాండం గా కనబడుతున్న క్షేత్ర స్థాయిలో మాత్రం న్యాయకత్వం శూన్యం గా ఉంది అంటూ నియోజకవర్గ స్థాయిలో భిన్న వాదనలు వినబడుతున్నాయి. దీనికి ప్రధాన కారణం ప్రతిపక్ష పార్టీ కి ప్రాతినిధ్యం వహించే వ్యక్తి అత్యుత్సాహం. ఎందుకంటే ఇంత వరకు ఒక్క ఎన్నిక కూడా చూడని వ్యక్తి మెజారిటీ25000 అనటం ఆయన మూర?త్వం అంటూ సీనియర్ లు వ్యంగంగా మాట్లాడుకుంటున్నారు.దీనిని ప్రతిపక్ష పార్టీ అధిష్టానం ఎంతో సీరియస్ గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఎన్నో ఎన్నికలు చూసిన నాయకులు కూడా సహకరించండి అంటూ ఓటర్లను అభ్యర్దిస్తుంటే ఏమి చేయని వ్యక్తి గెలచను అనే అహం తో ఉండటం ఏమిటి అని రాజకీయ అజ్ఞానులు కూడా గుసగుసలు ఆడుకుంటున్నారు. అధికార పార్టీలో టికెట్ కోసం ఎలా పోటీ ఉందో అలాగే ప్రతిపక్ష పార్టీలో చాప క్రింద నీరు లాగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎవరి దమ్ము ఏమిటో చూపించు కోవటానికి ఎవరి మార్గంలో వారు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అసలు ఇక్కడ మొదటగా టికెట్ సాధించే నాయకుడు ఎవరా అని నియోజకవర్గ ప్రజలు కళ్ళు కాయలు కాసే ట్లు ఎదురు చూస్తున్నారు.ఏది ఏమైనా బి ఫారం ఇచ్చాకే బాపట్ల ప్రజలు నమ్మే పరిస్థితి నెలకొంది.

## శ్రీ శ్రీ జయప్రకాశేంద్ర సరస్వతి మహాస్వామీజీ తో అరుణాచలేశ్వరుని దర్శించుకున్న దేవకి




తిరువన్నమలై, శ్రీ శ్రీ జయప్రకాశేంద్ర సరస్వతి మహాస్వామీజీ తో అరుణాచలేశ్వరుని వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు,స్వామివారి శేష వస్త్రాన్ని,వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ చక్ర శ్రీ విద్య ప పీఠం మహాసంస్థానం అధిపతి శ్రీ శ్రీ జయప్రకాశేంద్ర సరస్వతి మహాస్వామీజీ తో కలసి అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అరుణాచలేశ్వర స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

**-రవికుమార్,9346935672**

## శ్రీ వాసవి శివగంగా నిత్యాన దాన ట్రస్ట్ భూమి పూజలో పాల్గొన్న దేవకి





తిరువన్నామలై,శ్రీ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ సొంత భవనం భూమి పూజ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ గౌరవాధ్యక్షులు కొత్తమాసు రత్నాకర్ రావు, వ్యవస్థాపక అధ్యక్షులు కోట్ల సోమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కనమర్లపూడి హరిప్రసాదరావు, కోశాధికారి చింతా శ్రీనివాసరావు లు అరుణాచలంలో శ్రీ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ నూతన సొంత భవన భూమి పూజ కార్యక్రమం ఆదివారం ఉదయం 9:40 నిమిషాలకు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి కనమర్లపూడి హరిప్రసాదరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అతి తక్కువ కాలంలోనే తిరుపతి, వారణాసి, అరుణాచలంలో భక్తులకు సేవలదిస్తూ, సొంత భవన భూమి పూజ చేసుకోవడం గొప్ప విజయం అని వారిని అభినందించారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించే నూతన భవనం ఆధునిక సదుపాయాలతోటి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన భవనాన్ని నిర్మిస్తున్నారని అన్నారు. శ్రీ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ దినదినాభివృద్ధి చెందాలని దేవకి ఆకాంక్షించారు. ప్రధాన కార్యదర్శి కనమర్లపూడి హరిప్రసాదరావు ట్రస్ట్ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో కలిసి నిరంతరం కృషి చేస్తున్నారని, హరిప్రసాద్ రావు ను అభినందించారు. అనంతరం దేవకి దంపతులను,ఎమ్మెల్సీ పోతల సునీతను, హరిప్రసాద్ రావు దంపతులను ఘనంగా సన్మానించారు. తిరుచ్చి అడిషనల్ ఎస్పీ బాలమురుగన్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**-రవికుమార్,9346935672**

## రక్తదానం చేసిన కానిస్టేబుల్ రవి



**కందుకూరు,కలంకౌంటర్ :** టంగుటూరు మండలం కొణిజేడు గ్రామానికి చెందిన షేక్ ఈశ్వరమ్మ అను ఆమెకి హార్ట్ సర్జరీ నిమిత్తం AB+ve రక్తం అత్యవసరంగా కావలిసి వచ్చింది.ఆ విషయాన్ని ఆమె బంధువులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసారు.ఆ పోస్ట్ ను చూసి వెంటనే స్పందించిన కందుకూరు పోలీసు పెట్రోల్ బంక్ లో పనిచేసే కానిస్టేబుల్ రవి కందుకూరు నుండి ఒంగోలు వెళ్ళి రక్తదానం చేసారు.కానిస్టేబుల్ రవి అవకాశం ఉన్నప్పుడల్లా రక్తదానం చేస్తూ ఉంటారు.రక్తదానం చేసిన కానిస్టేబుల్ రవి కి పేషెంట్ బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనివేటి మండప నిర్మాణానికి రూ 25 వేలు విరాళం..



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ పున : నిర్మాణం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 6 కోట్లతో జీర్ణోద్ధరణ జరిగింది. దేవాలయానికి అదనపు శోభ తెచ్చే విధంగా ఆలయం ముందు 4 కోట్లతో అనివేటి మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి పిలుపుతో భక్తులు, దాతలు తమ శక్తి కొలది విరాళాలను సమర్పిస్తున్నారు. శనివారం కందుకూరు వాసి, ప్రస్తుత గుంటూరు నివాసి, విశ్రాంత కందుకూరు టి ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ సింగంపల్లి వెంకటేశ్వర్లు ధర్మపత్ని పద్మావతి వారి కుమారులు రవికుమార్, చంద్రశేఖర్ లు విప్పగుంట మాధవరావు ద్వారా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులకు 25 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మంచి రాజు మురళి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ ముందు అనివేటి మండపం నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు వెల్లవేలలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో సూరం వేణుగోపాల్ రెడ్డి, కొడాలి కోటేశ్వరరావు ఉన్నారు.

# ఈ - పేపర్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు




**తిరుపతి,కలంకౌంటర్ :** తెలుగు రాష్ట్రాల శ్రేయస్సే లక్ష్యంగా నిరంతర నిబద్ధత తో ముందుకు సాగుతున్న కలం కౌంటర్ దినపత్రిక ఈ - పేపర్ ప్రారంభించడం మరో ముందడుగు వేసిందని తిరుపతి యువజన సంఘం అధ్యక్షుడు పెడబల్లె వికాస్ అన్నారు. ఆదివారం కలం కౌంటర్ ఈ - పేపర్ ఆవిష్కరణ చేసి పత్రిక అధినేత రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# శుభాకాంక్షలు తెలిపిన హైకోర్టు న్యాయవాది



**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ స్టేట్ హై కోర్ట్ స్టాండింగ్ కౌన్సిల్ ఫర్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ న్యాయవాది వి రామకృష్ణా రెడ్డి హైదరాబాద్ లో కలం కౌంటర్ ఈ - పేపర్ ఆవిష్కరణ చేసి పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పద్మావతి అమ్మవారికి కోట్ల విలువైన సారె

- తిరుచానూరులో అమ్మవారి బ్రహ్మోత్సవాలు
- నవంబరు 10న ప్రారంభమైన కార్తీక బ్రహ్మోత్సవాలు
- రూ.2.5 కోట్ల విలువైన బంగారు కాసుల మాల, యజ్ఞోపవీతం సమర్పించిన టీటీడీ
- సారెను తలపై మోస్తూ ఆలయానికి తీసుకువచ్చిన భూమన, ధర్మారెడ్డి





**తిరుమల,కలంకౌంటర్ :** తిరుచానూరులో పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. నవంబరు 10న ప్రారంభమైన అమ్మవారి బ్రహ్మోత్సవాలు నేడు పంచమి తీర్థం, ధ్వజావరోహణంతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో, తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పద్మావతి అమ్మవారికి విలువైన సారె పంపారు. సారెలో భాగంగా రూ. 2.5 కోట్ల విలువైన బంగారు కాసుల మాల, యజ్ఞోపవీతం సమర్పించారు. కాసుల మాల బరువు 5 కిలోలు. ఈ సారెను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు భక్తులకు ప్రదర్శించారు. కాగా, ఈ సారెను భూమన, ధర్మారెడ్డి స్వయంగా తలపై మోస్తూ అమ్మవారికి ఆలయానికి తీసుకువచ్చారు.










Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com